క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతి



వినతిపత్రం అందిస్తున్న గ్రామస్తులు

రామడుగు: మండల కేంద్రంలోని వరదకాలువ సమీపంలో శ్రీరామాలయం నిర్మాణం కోసం రెండు ఎకరాల స్థలాన్ని గ్రావిటీ కాలువ వద్ద కేటాయించాలని గ్రామస్తులు మంగళవారం తహసీల్దార్ రాజుకుమార్, పంచాయతీ కార్యదర్శి రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తిరుపతి, ఉపసర్పంచ్ రాజేందర్, పంచాయతీ పాలకవర్గం సభ్యులు మోసిన్, కాంతయ్య, తిరుపతి, అంజి, కుమార్, శ్రీకాంత్, పర్శరాం, తిరుపతి, నరసయ్య హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న అక్కెనపల్లి కుమార్

చొప్పదండి: చొప్పదండి నియోజకవర్గంలో వైఎస్సార్‌టీపీ జెండా ఎగురవేస్తామని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి అక్కెనపల్లి కుమార్ అన్నారు. మండలంలోని వెదురుగట్టులో ఆటో యూనియన్ సభ్యులు మంగళవారం పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి వైఎస్సార్‌టీపీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో రొడ్డవేని తిరుపతి, మారం లింగయ్య, సాయిని చంద్రయ్య, కొర్రి రాజరత్నం, అయిలవేని మహేశ్, పెంచాల లక్ష్మయ్య, పొన్నం రవి, గర్వందుల సంతోశ్, కొమ్ము ఎల్లయ్య, ఆడెపు శంకరయ్య, పులి లచ్చయ్య, అయిలవేని శ్రీనివాస్, ఇరుగురాల భూమయ్య, కొయ్యడ కిషన్, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం ప్రారంభిస్తున్న గుర్రం నీరజ

చొప్పదండి: పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో చొప్పదండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ మంగళవారం ప్రారంభించారు. క్లబ్ సభ్యుడు ఆంజనేయులు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేశామని క్లబ్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ చీకట్ల రాజశేఖర్, శ్రీనివాస్, క్రిష్ణ, రామక్రిష్ణ, రాజేశ్వర్‌రెడ్డి, నరేశ్, జహీరుద్దీన్, సుధాకర్, నరేశ్, ఆనందం, మల్లేశం, లక్ష్మయ్య, రాము, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

హుజూరాబాద్: బీజేపీ ఆధ్వర్యంలో 6 నుంచి చేపట్టనున్న పల్లె పల్లెకు ఓబీసీ, ఇంటింటికీ బీజేపీ పోస్టర్‌ను మంగళవారం హుజూరాబాద్ అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ మాడా గౌతంరెడ్డి ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం బీసీలకు చేకూర్చిన పథకాలను ప్రతీ ఇంటికి తెలియజేయాలనే లక్ష్యంతో కార్యక్రమం చేపట్టనున్నామని, తెలంగాణలో బీసీల ఆశయాలు, రాజ్యాధికారం, ఆత్మగౌరవం డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో బీజేపీకి ఒకసారి అధికారం ఇవ్వాలని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి తిరుపతి రెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాజు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు వేణు, పట్టణ అధ్యక్షుడు సంపత్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సారయ్య, నా యకులు, తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేత



గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట గ్రామం శ్రీమానసాదేవి ఆలయానికి గ్రామానికి చెందిన పత్తిరి బుచ్చయ్యతార రూ.21.116 విరాళం మంగళవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి, కోశాధికారి ఆడెపు లక్ష్మీనారాయణ, సింగిరెడ్డి రాంరెడ్డి, ఆడెపు శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

ఎన్నాళ్లీ అవస్థలు..

- అద్దె భవనాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు
- మౌలిక వసతులు లేక ఇక్కట్లు
- పిల్లలను కేంద్రాలకు పంపడానికి తల్లిదండ్రుల వెనకడుగు
- సమస్యలను పట్టించుకోని పాలకులు, అధికారులు

మండలంలో అంగన్‌వాడీ కేంద్రాల వివరాలు	
సొంత భవనాలు	5
అద్దె భవనాల్లో	14
ప్రభుత్వ పాఠశాలలో	27
మొత్తం	48

వీణవంక: అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్నివసతులున్నాయి.. చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని ఉన్నతాధికారులు, పాలకులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. కనీసం పక్కా భవనాలు లేక అంగన్‌వాడీటీచర్లు, చిన్నారులు, బాలింతలు, గర్భిణులు ఇబ్బందులు పడుతున్నారు. ఇరుకుగదులు, శిథిలమైన భవనాల్లో కాలం వెల్లదీస్తున్నారు. అంగన్‌వాడీ కార్యకర్తల సేవలను గుర్తించిన ప్రభుత్వం ఇటీవల వారి జీతాలను పెంచడంతో పాటు అంగన్‌వాడీ టీచర్లుగా గుర్తింపునిచ్చినా కేంద్రాల్లో మాత్రం వసతులు సరిగాలేవు. కొన్ని భవనాలు ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. మండలంలో 26 గ్రామ పంచాయతీల పరిధిలో 48 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. ఇద్దరు టీచర్లు, ఆయా పోస్టు ఖాళీగా ఉంది. గర్భిణులు 280, బాలింతలు 218, ఏడు నుంచి మూడేళ్లలోపు పిల్లలు 1065, మూడు నుంచి ఐదేళ్లలోపు 691, ఐదు నుంచి ఆరేళ్లలోపు 22 మంది కేంద్రాల సేవలు పొందుతున్నారు.

మౌలిక వసతుల జాడేది

అంగన్‌వాడీ కేంద్రాలలో అనుబంధ పోషకాహారం ఇవ్వడంతో పాటు పూర్వ ప్రాథమిక విద్య, ఆరోగ్య పోషణ విద్య నేర్పించాలి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఆరోగ్యలక్ష్మి' పథకంతో బాలింతలు, గర్భిణుల సంఖ్య పెరిగింది. సరిపడా గదులు, మంచినీటి వసతి, ఆహ్లాదకర వాతావరణం లేకపోవడంతో సెంటర్లకు రావడానికి ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ప్రభుత్వ పాథమిక పాఠశాలలో నడుస్తున్నాయి, కొన్ని కేంద్రాలకు ప్రహరీ లేకపోవడంతో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. అంగన్‌వాడీ టీచర్లు రాజీపడకుండా పౌష్టికాహారం అందిస్తున్నా ... మౌలిక వసతులు లేకపోవడంతో చిన్నారులను కేంద్రాలకు పంపించడానికి తల్లిదండ్రులు వెనకడుగు వేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు, పాలకులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. ఈవిషయంపై అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శశికిర్మణయిని వివరణ కోరగా అన్ని కేంద్రాలలో పౌష్టికా ఆహారం అందిస్తున్నాం, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. కొన్ని సెంటర్లు అద్దె ఇళ్లలో నడుస్తున్నాయి. మౌలిక వసతుల కల్పన, సొంత భవనాలు తదితర విషయాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.



అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రం

అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాలి

అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాలి. అద్దె భవనాల్లో ఇబ్బందులు పడుతున్నారు. గతంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. భవనాలు నిర్మిస్తామని ఉపఎన్నికల్లో నాయకులు హామీలు ఇచ్చారు. ఇప్పటివరకు ఎక్కడా ఒక్క భవనం కూడా నిర్మించలేదు. ఇప్పటికైనా పాలకులు, నాయకులు స్పందించాలి.

– మడుగూరి సమ్మిరెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి

మన్నెంపల్లిలో ఇఫ్తార్ విందు



తిమ్మాపూర్: మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి గుంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యానారాయణ, మండలంలోని నాయకులు ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పొన్నం ప్రభాకర్... రంజాన్ ముస్లింల పవిత్ర మాసమని, పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. అనంతరం ముస్లింలు నాయకులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ గౌడ్, ఎంపీటీసీ రమేష్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, మధుకర్, కిరణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బియ్యం అందజేత

గన్నేరువరం: మండలంలోని జంగపల్లి గ్రామానికి పంతంగి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను జంగపల్లి గల్ఫ్ సేవా సమితి సభ్యులు మంగళవారం పరామర్శించారు. అధ్యక్షుడు రంగు కనకయ్య సూచన మేరకు యాభై కిలోల బియ్యం, నగదు అందజేశారు. కార్యక్రమంలో వంశీకృష్ణరెడ్డి, శ్రీనివాస్, రమేశ్, చారి, చంద్రయ్య పాల్గొన్నారు.

అభివృద్ధిలో 'ఈజీఎస్' సిబ్బంది కీలకం

ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవిశంకర్

గంగాధర: గ్రామాల అభివృద్ధిలో ఉపాధిహామీ సిబ్బంది పాత్ర కీలకమని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. బూర్గుపల్లి గ్రామంలో మంగళవారం నియోజకవర్గంలోని ఉపాధిహామీ సిబ్బందితో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. రైతువేదికలు, సెగ్రిగేషన్‌షెడ్లు, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడాప్రాంగణాలు ప్రతిపనిలో ఈజీఎస్ పాత్ర ఉందన్నారు. ప్రభుత్వం సిబ్బందికి అండగా నిలుస్తుంటే కేంద్ర ప్రభుత్వం పథకాన్ని ఎత్తివేయాలని చూస్తోందన్నారు. ప్రజాసంక్షేమ పథకాలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలవుతున్నాయా అని ప్రశ్నించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మొద్దని, సీఎం కేసీఆర్ వడగండ్ల బాధితులకు ఎకరాకు పదివేలు ప్రకటిస్తే ఎనిమిది వేలు కేంద్రానివని తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అంతకు ముందు ఉపాధిహామీ సిబ్బంది కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. జీవో నెంబర్ 58,59 ద్వారా దరఖాస్తు చేసుకునే వారి భూముల క్రమబద్ధీకరణలో పైరవీలుండొద్దని సూచించారు. ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణ చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని, అర్హులైనవారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

రామడుగు: మండలంలోని పలు గ్రామాలకు చెందిన 18 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కలిగేటి లక్ష్మణ్, చాడ చంద్రశేఖర్‌రెడ్డి, కమలాకర్ పలువురు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి

గన్నేరువరం: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీటీసీ మాడుగుల రవీందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని యాస్వాడ గ్రామంలో రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణం, గన్నేరువరం నుంచి యాస్వాడ వరకు రూ.15 లక్షలతో చేపట్టే మట్టి రోడ్డు పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. పాలన ప్రజలకు మరింత చేరువ చేసేందుకు యాస్వాడ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సహకారంతో గ్రామ పంచాయతీగా ఏర్పడిందన్నారు. దశల వారీగా గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా, మండల కోఆర్డినేటర్లు గూడెల్లి తిరుపతి, తిరుపతిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గంప వెంకన్న, ఎంపీడీవో స్వాతి, పీఆర్ ఏఈ స్నేహజ్యోతి, సర్పంచులు లక్ష్మి, మధుకర్, మోహన్‌రెడ్డి, సంపత్, మల్లయ్య, డైరెక్టర్ రవి, నాయకులు కోటేశ్వర్, శ్రీనివాస్, లక్ష్మణ్, ప్రభాకర్, తిరుపతిరెడ్డి, రాజేశం పాల్గొన్నారు.

చొప్పదండి పట్టణంలో..

చొప్పదండి: పట్టణంలోని 3, 11, 14వ వార్డుల్లో మంగళవారం సీసీరోడ్డు పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్, కౌన్సిలర్లు మహేశుని సంధ్య, నలుమాచు జ్యోతి, పెరుమాండ్ల మానస, కొట్టె అశోక్, మాదూరి శ్రీనివాస్, కొత్తూరి మహేశ్, ఏఎంసీ వైస్ చైర్మన్ చీకట్ల రాజశేఖర్, ఎండీ అజ్జు, కొత్త గంగారెడ్డి, చేపూరి సత్యనారాయణ, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఆందోళన

హుజూరాబాద్: విద్యార్థుల తరపున పోరాడుతున్న ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బల్మూరి వెంకట్‌ను పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేపట్టారు. సీఎం కేసీఆర్ ఫ్లెక్సీని దహనం చేశారు. వెంకట్‌ను అరెస్టు చేయడం సమంజసం కాదన్నారు. బల్మూరి ని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

జమ్మికుంట: జమ్మికుంట ఫ్లైఓవర్ బ్రిడ్జి ఎదుట కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో చేశారు.

ఇల్లందకుంట: అరెస్టుకు నిరసనగా మండలకేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు.

లక్ష్యం పూర్తి చేయాలి



మాట్లాడుతున్న సీడీఎంఏ సయ్యద్ మసూద్

జమ్మికుంట: బకాయి పన్నుల వసూళ్ల లక్ష్యం పూర్తి చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సీడీఎంఏ సయ్యద్ మసూద్ అన్నారు. మంగళవారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... లక్ష్యం రూ.337.67లక్షలు కాగా ఇప్పటివరకు రూ.277.61 లక్షలు మాత్రమే వసూల్ చేశారని, వందశాతం పూర్తి చేయాల్సిందేనని ఆదేశించారు. 31 మార్చితో గడువు ముగిసినప్పటికీ నాలుగు రోజుల సమయం అదనంగా ఇచ్చామని, కనీసం 90 శాతం పూర్తి చేయలేదని అధికారులు, సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. రీజినల్ పరిధిలోని పలు మున్సిపాలిటీలు లక్ష్యాన్ని చేరుకున్నాయని, జమ్మికుంటలో వెనుకపడిందని, అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, మేనేజర్ భూపాల్‌రెడ్డి, జేఏవో విమల, ఆర్ఐ వాణి, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన



ప్రతిజ్ఞ చేయిస్తున్న సూపర్‌వైజర్లు సుధారాణి, జయప్రద

రామడుగు: మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో మంగళవారం స్వశక్తి సంఘాల మహిళలకు ఐసీడీఎస్ ఆధర్యంలో చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రాగిజావ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సుధారాణి, జయప్రదలు చిరుధాన్యాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం ప్రభాకర్, ఆయూష్ వైద్యాధికారి రజిత, అంగన్‌వాడీ టీచర్లు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు అండగా 'కల్యాణలక్ష్మి'



పెద్దపాపయ్యపల్లిలో చెక్కు అందిస్తున్న ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్‌రూరల్: పట్టణంతో పాటు మండలంలోని తుమ్మనపల్లి, సింగపూర్, తదితర గ్రామాల్లో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందించారు. గతంలో ఏ ప్రభుత్వం ఆడబిడ్డల పెళ్లికి అండగా నిలవలేదని, దేశంలో ఎక్కడా ఇలాంటి పథకం అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, ఎంపీపీ ఇరుమల్ల రాణి, జెడ్పీటీసీ పడిదం బక్కారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' సద్వినియోగంచేసుకోవాలి



శిబిరాన్ని ప్రారంభిస్తున్న రాజేశ్వర్‌రావు

జమ్మికుంట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు శిబిరాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని 11వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. అంధత్వ రహిత సమాజం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కంటి సమస్యలు ఉన్నవారు వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. అనంతరం పలువురికి కళ్లద్దాలు, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు ములుగు ప్రణీత, దయ్యాల శ్రీనివాస్, వైద్యాధికారి సనా జవేరియా, డాక్టర్ రవీందర్‌రావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శంకర్‌రెడ్డి, సూపర్‌వైజర్ అరుణ, సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన కరాటే శిక్షణ



కరాటే శిక్షణ పొందిన విద్యార్థినులు


గన్నేరువరం: జంగపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కరాటే మాస్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీలు మంగళవారం ముగిశాయని హెచ్‌ఎం సూర సుమలత తెలిపారు. బాలికలు 30 రోజుల పాటు స్వీయ రక్షణకు శిక్షణ తీసుకున్నారని, ఊహించని పరిణామాలు ఎదురైనప్పుడు తమని తాము ఎలా రక్షించుకోవాలనేదానిపై కరాటే మాస్టర్ శిక్షణ ఇచ్చారని పేర్కొన్నారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌ను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ అటికం శారద; విద్యా కమిటీ చైర్మన్ అనవేని మల్లేశం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గీత కార్మికులకు గాయాలు

జమ్మికుంట: మండలంలోని వావిలాల గ్రామ పంచాయతీ పరిధి గోపాలపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు మామిడి మధునయ్యగౌడ్ మంగళవారం తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కింద పడటంతో తీవ్రగాయాలయ్యాయి. తోటి కార్మికులు చికిత్స నిమిత్తం హనుమకొండలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వం, తాటి కార్పొరేషన్, ఆబ్కారీశాఖ ఎక్స్‌గ్రేసియా అందించి ఆదుకోవాలని సర్వాయిపాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కే వీరస్వామిగౌడ్, సంఘం నాయకులు, కులస్తులు కోరారు.

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు పంజాల రాజేశ్‌గౌడ్ మంగళవారం సాయంత్రం తాటిచెట్టు ఎక్కే క్రమంలో మోకుజారి కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఆసుపత్రికి తరలించారు.

తాగునీటి కోసం నిరసన



శంకరపట్నం: ఎరడపల్లి గ్రామంలో మంగళవారం తాగునీటి కోసం ఖాళీ బిందెలు, బకెట్లతో కాలనీవాసులు నిరసన తెలిపారు. గ్రామంలోని ఒకటో వార్డులో సీసీ రోడ్డు నిర్మిస్తుండటంతో రెండు నెలలుగా తాగునీరు రావడం లేదని ఆరోపించారు. వేసవిలో తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యకం చేశారు. వెంటనే నీటి సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



గంగిపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలకిషన్

మానకొండూర్: అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మంగళవారం మానకొండూర్, ఖాదర్‌గూడెం, గంగిపల్లి, కొండపల్కల గ్రామాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన అనంతరం మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత గ్రామాలాభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేశారని, అనేక సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. త్వరలో ఇంటి స్థలం ఉన్నవారికి మూడు లక్షలు ఇవ్వనున్నామని, భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొండపల్కల గ్రామంలో పలువురికి రైతుబీమా ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు ఇవ్వండి



మాట్లాడుతున్న ఎంపీపీ కొత్త వినీత

చిగురుమామిడి: మండలంలోని 17 గ్రామాల్లో 2023–24 సంవత్సరానికి చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు తగిన ప్రతిపాదనలు సమర్పించాలని ఆయా గ్రామాల ఎంపీటీసీలను ఎంపీపీ కొత్త వినీత కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం 15వ ఆర్థిక సంఘం నుంచి మంజూరైన రూ.21.19 లక్షల నిధులుపై ఎంపీటీసీలతో చర్చించారు. ప్రజావసరాల దృష్ట్యా ప్రాధాన్యత ఉన్న పనుల ప్రక్రియ వారం రోజుల్లో పూర్తికావాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ నర్సయ్య, వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, ఎంపీటీసీలు మిట్టపెల్లి మల్లేశం, మెడబోయిన తిరుపతి, రాగుల రమేశ్, పెసరి జమున, మంకు స్వప్న, రేకొండ ఎంపీటీసీ కొత్తూరి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన నాయకులు



కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

హుజూరాబాద్: బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవ కమిటీల చైర్మన్, ప్రధాన కార్యదర్శి ఎర్ర శ్రీధర్, మిడిదొడ్డి సుధాకర్ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం మున్సిపల్ కమిషన్ సమ్మయ్యను కలిశారు. మహనీయుల జయంతి ఉత్సవ సభలకు హాజరు కావాలని కోరారు. అదేవిధంగా ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడానికి కావాల్సిన నిధులు మంజూరు చేసి తగిన ఏర్పాట్లు చేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ముక్క రమేశ్, నాయకులు బొరగాల రాజయ్య, బొరగాల సారయ్య, వేల్పుల రత్నం, తాటిపాముల రాము, శేఖర్, మాదుగుల ఓదెలు, పెరుక రఘుపతి, వేల్పుల విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల సంబరాలు



జమ్మికుంటలో బీఆర్‌ఎస్ నాయకుల సంబరాలు

హుజూరాబాద్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి గెల్లు శ్రీనివాస్‌యాదవ్ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌గా నియామకమైన సందర్భంగా మంగళవారం జమ్మికుంట, వీణవంక, హుజూరాబాద్‌రూరల్ మండలాల్లో నాయకులు టపాసులు కాల్చుతూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. బలహీన వర్గాల ఆశాజ్యోతి, మృదుస్వభావి గెల్లు శ్రీనివాస్ నియామకంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీపతి నరేష్, రాష్ట్ర నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజ్‌కుమార్, ఆవుల తిరుపతి, మార్క స్వరాజ్, పాత రాజు, పసునూటి నరేందర్, లింగంపల్లి శ్రీనివాస్, రాఘవేంద్ర, మణికంఠ, వినోద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

– జమ్మికుంట/వీణవంక/హుజూరాబాద్‌రూరల్